సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

సోమవారం । 22 । ఏప్రిల్ । 2024 । పేజీలు : 8






# ఆందోళనలో ఆయిల్ ఫామ్ రైతులు

**కరువైన అంతర్పంట ప్రోత్సాహక సబ్సిడీ**

**కానరాని ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణం**

**పంట భూములను వదిలేసుకుని ఆయిల్ ఫామ్ సాగు వైపు దృష్టి**

**జిల్లా వ్యాప్తంగా 20 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు**

ములుగు, సూర్యప్రతినిధి ఏప్రిల్ 21 (మేజర్ న్యూస్: జిల్లావ్యాప్తంగా ఆయిల్ ఫామ్ పంటను సాగు చేస్తున్న రైతుల్లో రోజురోజుకు ఆందోళనలు పెరిగిపోతున్నాయి. రెండు సంవత్సరాల క్రితం ములుగు జిల్లా కేంద్రం సమీపంలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని, రైతులకు మేలు జరుగుతుందని ఆయిల్ ఫామ్ సాగును పెంచాలంటూ జిల్లా ఆర్టికల్చర్ అధికారులు ప్రత్యేకంగా దృష్టి మిగతా 2లో..


హృదయ పూర్వక అభినందనలు



ఎల్ఐసీ దస్త్రం పూజ రోజు ఆలిండియాలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఒక్కరోజే 154 పాలసీలను పూర్తి చేసి జోన్‌లో ప్రథమ స్థానంలో నిలిచిన

అంకం వినయ్ కుమార్

గెలాక్సీ ఎండీఆర్టీ సీఎం క్లబ్ మెంబర్ గారికి హృదయపూర్వక అభినందనలు

ఇట్లు
ములుగు జిల్లా
సూర్య దినపత్రిక సిబ్బంది


**అప్పుడే మొదలైన ప్రైవేటు ప్రచారం**

**ఎస్ఎస్సి ఫలితాలు రాకముందే ఇంటర్ అడ్మిషన్లు**


**సీట్లు భర్తీ చేసుకోవడమే లక్ష్యం**


**తల్లిదండ్రులను ఆకట్టుకునే ప్రయత్నాలు**

**నిబంధనలను బేఖాతరు చేస్తున్న ప్రైవేట్ కళాశాలలు**

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 21, మేజర్ న్యూస్: సార్ ఇంట్లో ఎవరు ఉన్నారు.... పదో తరగతి పరీక్ష రాసిన వాళ్లు ఎవరైనా ఉన్నారా... వారిని మా కళాశాలలో చేర్పించండి అంటూ ఇంటింటికి తిరుగుతు అప్పుడే ప్రైవేట్ ప్రచారం ప్రారంభించాయి. సీట్లు భర్తీ చేసుకోవడమే లక్ష్యంగా పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులను చేర్చుకునేందుకు ప్రైవేట్ , కార్పొరేట్ కళాశాలలు రంగంలోకి దిగాయి. వార్షిక పరీక్షల ఫలితాలు రాక ముందే వేట ప్రారంభించి ఇంటర్ అడ్మిషన్లు ఇ స్తున్నారు. అయినా అధికారులు పట్టించుకోవడం

మిగతా 2లో..






# కార్పొరేట్ గాలం...

# రాహుల్ గాంధీ ప్రధాని కావాలి

**మీరు నాకు సపోర్ట్ చేయండి నేను మీకు అండగా ఉంటా**

**సోషల్ మీడియాలో ప్రతి ఒక్కరూ సైనికులుగా పని చేయాలి**

**వరంగల్ ఎంపి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య**

**ప్రచార రథాలను జెండా ఊపి ప్రారంభించిన డాక్టర్ కడియం కావ్య**

2 లో





## రాహుల్ గాంధీ ప్రధాని కావాలి

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 21, మేజర్ న్యూస్ : దేశంలో అందరికి సమ న్యాయం జరగాలంటే రాహుల్ గాంధీ ప్రధాని కావాలని వరంగల్ ఎంపి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య అన్నారు. ఆదివారం వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ సోషల్ మీడియా సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి , డిసిసి అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ , కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డితో కలిసి కడియం కావ్య వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రచార రథాలను జిల్లా పార్టీ కార్యాలయంలో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కడియం కావ్య మాట్లాడుతూ బిజేపి అబద్దాలను పెద్ద ఎత్తున ప్రచారం చేస్తుందని మనం నిజాలను నిర్భయంగా ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని తెలిపారు. బిజేపి అభ్యర్థి చేసిన అరాచకాలు , అన్యాయాలను ఎండగట్టాలన్నారు. సోషల్ మీడియాలో ప్రతి ఒక్కరూ సైనికులుగా పని చేయాలని పేర్కొన్నారు. మీకు ఎప్పటికి అందుబాటు లో ఉంటా నని , మీ కష్ట సుఖాలలో పాలు పంచుకుంటానని తెలిపారు. మీరు నాకు సపోర్ట్ చేయండి నేను మీకు అండగా ఉంటానని చెప్పారు.

**సోషల్ మీడియా అకౌంట్లలో ఆక్టివ్‌గా ఉండాలి: ఇనగాల**

సోషల్ మీడియా అకౌంట్లలోఆక్టివ్‌గా ఉండాలనికూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని బిజేపి ప్రభుత్వ వైఫల్యాలు ప్రజలకు వివరించాలన్నారు. నెగెటీవ్ పోస్టలపై కౌంటర్ అటాక్ చేయాలని, మీకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని తెలిపారు. కష్ట పడి పని చేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందన్నారు. సమావేశంలో రాష్ట్ర సోషల్ మీడియా ఇన్ చార్జ్ నవీన్, రాష్ట్ర ఎస్సీ సెల్ కో ఆర్డినేటర్ అనంద్ కుమార్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయండి



మల్హార్ 21 ఏప్రిల్ మేజర్ న్యూస్ సూర్య:నేడు నిర్వహించబోయే పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కేసారపు నరేష్ మాదిగ తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మాదిగలను మోసం చేసిందని ఆక్షేపించారు. ఎస్సీ రిజర్వుడు స్థానాలు రాష్ట్రంలో 3 లోక్ సభ స్థానాలు ఉండగా అందులో ఒక్కటి కూడా మాదిగలకు కేటాయించకుండా అవమానపరిచారని ఈ సందర్భంగా తీవ్రంగా మండిపడ్డారు. ఇందులో భాగంగా మాదిగలను ఏకం చేసేందుకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో పెద్దపల్లి ఆర్కే గార్డెన్ ఉదయం 10 గంటలకు ఈ సమావేశంలో పాల్గొంటారని, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకులు మాదిగ ఉపకులాలు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఇందులో పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గోడు కుంట్ల సమ్మయ్య, దామర ముత్తయ్య, ఇందారపు అరుణ్, మంథని నరేష్, గుర్రం అరవింద్, ఇందారపు హేమంత్, తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ గాలం....

మొదటి పేజీ తరువాయి..

లేదనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. నిబంధనలను బేఖాతరు చేస్తు విద్యా ర్థులు, తల్లిదండ్రులను ఆకట్టుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయి. కూలీ నాలి చేసైనా తమ పిల్లలను మంచి కళాశాలలో చదివించాలని ఆలోచనఉన్న తల్లిదండ్రులను అందిన కాడికి దోచుకునేందుకు కార్పొరేట్ కళాశాలలు సిద్ధమవుతున్నాయి. సరైన వసతులు లేకున్నా , అందించేది అరకొర విద్యే అయినప్పటికి ఆకట్టుకునేలా బ్యాచ్ కో పేరు పెట్టి రంగు రంగుల బ్రౌచర్లు చూపుతూ లక్షల్లో ఫీజులు వసూలుగా సిద్ధం అయ్యారు.

**ప్రవేశాల కోసం రాయితీ ఎర...**

కార్పొరేట్ యాజమాన్యాలు ప్రవేశాల కోసం రాయితీ ఎర చూపుతున్నారనే వ్యాఖ్య లు వ్యక్తం అవుతున్నాయి. మరి కొన్ని కళాశాలల యాజమాన్యాలు పీఆర్ ఓలను ప్రత్యేకంగా నియమించుకుని, ఏడాది పాటు వేతనాలు ఇస్తున్నాయి.అడ్మిషన్లు ఎక్కువగా చేసిన వారికి ఇన్సెంటీవ్ లు సైతం అందచేస్తున్నట్లు తెలుస్తోంది. మరో వైపు సంబంధిత కళాశాలలో పని చేస్తున్న బోధన, బోధనేతర సిబ్బంది తప్పకుండా కళాశాలలోఅడ్మిషన్లు తీసుకు రావడానికి టార్గెట్ పెడుతున్నారు. వేసవిలో తరగతులు ఉండకపోవడంతో సిబ్బందికి సగం వేతనం మాత్రమే చెల్లిస్తున్నారు. అడ్మిషన్లు చేసిన వారికి మాత్రం ఇన్సెంటీవ్ , కొంత మేర కమీషన్ ఇస్తున్నారు.

**నిబంధనలకు విరుద్ధంగా ...**

పదో తరగతి పరీక్షల ఫలితాలు వెలువడిన తరువాత మే, జూన్‌లో అడ్మిషన్లు ప్రారంభించాలి. అయితే నిబంధనలకు విరద్ధంగా ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలల్లో ప్రవేశాల ప్రిక్రియ నిర్వహిస్తున్న సంబంధిత అధికారులు పట్టిం చుకోవడం లేదన్న ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ యాజమాన్య కళాశాలలు ఉన్నాయి. అందులో ఎలాంటి ఫీజులు లేకుండా విద్యను అభ్యసించే అవకాశం ఉంది. కానీ తల్లిదండ్రులను కార్పొరేట్ యాజమాన్యం మా య మాటలు చెప్పుతూ వారిక ఆశలు చూపించడంతో వారు ప్రైవేట్ కార్పొరేట్ విద్యకు ప్రాధాన్యం ఇచ్చేలా చేస్తున్నారు. అయిన అధికారులు పట్టించుకోవడం లేదనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. ఇంత జరగుతున్న వారు తీసుకున్న చర్యలు లేవని విద్యార్థి సంఘాల నేతలు పేర్కొంటున్నార. దీంతో కార్పొరేట్ యాజమాన్యం ఫీజుల మోత మోగిస్తు విద్యార్థుల తల్లిదండ్రుల పై మో యలేని భారం మోపుతున్నారని ఆయన అధికారులు పట్టించుకోవడం లేదని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు.

**భారీగా ఫీజులు...**

హైదరాబాద్‌లోని కార్పొరేట్‌కు సంబంధించి ఉమ్మ డి జిల్లా వ్యాప్తంగా సుమారు ఆరు వేల కు పైగా విద్యార్థులు అడ్మిషన్లు పొందుతున్నట్లు విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు. అదేవిధంగా సమీప ప్రాంతాల్లోని విద్యార్థులను ఆకర్షించేందుకు పలు ప్రైవేట్ కళాశాలలు భవనాలకు మెరుగులు దిద్దుతున్నారు. హైదరాబాద్ లోని కార్పొరేట్ కళాశాలలో ఐఐటీ , నీట్ ఏసీ సౌకర్యాలు ఉన్న కళాశాలలో ఏడాది కి రూ. 3లక్షలు, సాధారణ చదువుకు రూ. 1.50 లక్షలు వసూలు చేస్తున్నారు. అదేవిధంగా గ్రేటర్ లో కూడా ఇం చు మించు ఇదే విధంగా వసూలు చేస్తున్నారని విద్యార్థి సంఘాల నేతలు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కార్పొరేట్ కళాశాలల యాజ మాన్యాలువిద్యార్థులను చేర్పించుకోవడానికి పీఆర్ఓ లను నియమించుకున్నారు. వారు ఉదయం నుండి రాత్రి వరకు విద్యార్థుల ఇళ్ల కు వెళ్లి బ్రౌచర్లు ఇవ్వడం , తమ కళాశాలల్లో అందించే బోధన , వసతులు, ఏసీ క్యాంపస్ తదితర విషయాలను వివరిస్తూ తల్లిదండ్రులను ఆకర్షించే ప్రయత్నాలు చేస్తున్నారు. వీరు అన్ని పాఠశాలల్లో విద్యార్థుల వివరాలు, ఫోన్ నంబర్లు , చిరునామా ను సేకరించారు. నిబంధనల ప్రకారం విద్యార్థుల వివరాలు ఎవరికీ ఇవ్వకూడదు. కొన్ని ప్రైవేట్ యజమాన్యాలు విద్యార్థుల వివరాలను కార్పొరేట్ కళాశాలలకు తెలియ చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.


# ఆందోళనలో ఆయిల్ ఫామ్ రైతులు



మొదటి పేజీ తరువాయి..

సారించి గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ప త్రికా సమావేశాలు ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించారు. కలెక్టర్ కార్యాలయంలో సైతం రైతుల అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి రైతుల ప్రోత్సహించేందుకు అన్ని రకాల చర్యలను చేపట్టారు. అధికారుల ప్రోత్సాహంతో ములుగు జిల్లా వ్యాప్తంగా సుమారు రెండువేల ఎకరాలకు పైగా రైతులు ఆయిల్ ఫామ్ పంట సాగుపై శ్రద్ధ కనబరిచారు. స్వతహాగా ట్రాన్స్పోర్ట్ ఖర్చులు భరించిమరి సుదూర ప్రాంతాల నుండి పామ్ ఆయిల్ మొక్కలను ఆర్థిక నష్టాన్ని భరించి పంట పొలాల్లో సాగు చేశారు. అయితే రెండు సంవత్సరాలు కావస్తున్న నేటికీ అంతర్పంట సాగుపై వచ్చే ప్రోత్సాహం, ఇన్పుట్ సబ్సిడీ పేరుతో వచ్చే ప్రోత్సాహం పూర్తిస్థాయిలో రైతులకు అందకపోవడంతో ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న రైతుల పరిస్థితి నేడు జిల్లాలో అగమ్య గోచరంగా మారింది. దీనికి తోడు ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభించే దాఖలాలు రైతులకు కనిపించక పోవడం రైతుల ఆందోళన రెట్టింపు చేస్తుంది. ఫ్యాక్టరీ నిర్మాణానికి పూర్తిస్థాయిలో స్థల సేకరణ జరగకపోవడం, ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణం ప్రారంభం కాకపోవడం, ఇన్పుట్ సబ్సిడీ, ప్రోత్సాహం రైతులకు అందకపోవడంతో నేడు ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న రైతుల్లో దిక్కుతోచని పరిస్థితి నెలకొంది. అయితే తాము వరి పంటను వదులుకొని హార్టికల్చర్ అధికారుల పై ఉన్న నమ్మకంతో ఆయిల్ ఫామ్ పంటపై సాగు చేస్తున్నామని, కానీ అధికారుల నుండి పూర్తిస్థాయి సహకారం లభించడం లేదని ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న రైతులు వాపోతున్నారు. ఇకనైనా ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న రైతులపై అధికారులు దృష్టి సారించాలని, పెండింగ్లో ఉన్న ఇన్పుట్ సబ్సిడీ, అంతర్పంట ప్రోత్సకాలను ఇవ్వాలని ఆయిల్ ఫామ్ సాగు రైతులు కోరుతున్నారు.

**మేడిపల్లి రమేష్**
**చల్వాయి ఆయిల్ ఫామ్ సాగు రైతు**



ఎన్నో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ తాము ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్నామని, రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని చల్వాయి గ్రామానికి చెందిన ఆయిల్ ఫామ్ సాగు రైతు మేడిపల్లి రమేష్ ఆందోళన వ్యక్తం చేశారు. రైతులకు అందించాల్సిన ప్రోత్సాహకాలు నేటికీ అందడం లేదని ఆయన వాపోయాడు. ఫ్యాక్టరీ నిర్మాణం కొరకు నేటి వరకు అడుగులు వేయడం లేకపోవడంతో తాము పండించిన పంటకు ఏ మేరకు న్యాయం జరుగుతుందంటూ ఆయన ఆందోళన చెందుతున్నారు

# వరంగల్ ఎంపి స్థానాన్ని గెలుస్తున్నాం

**వరంగల్ తూర్పు, పశ్చిమ సమావేశాల కు కేటీఆర్ హాజరు**

**నేడు డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ నామినేషన్ దాఖలు చేస్తారు**

**మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్**

**వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించాలి**

**ఈనెల 23న వర్ధన్నపేట నియోజకవర్గ సమావేశానికి కేటీఆర్ హాజరు**

**బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్**



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 21, మేజర్ న్యూస్: వరంగల్ పార్లమెంట్ స్థానాన్ని గెలుస్తున్నామని మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ఆదివారం వరంగల్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ కలిసి విలేకరుల తో మాట్లాడుతూ 22న నేడు మా అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ నామినేషన్ దాఖలు చేస్తారని తెలిపారు. వరంగల్ తూర్పు, పశ్చిమ సమావేశాలకు కేటీఆర్ హాజరవుతారని చెప్పారు. 10 ఏండ్లలో బిజేపి తెలంగాణకు చేసింది ఏమి లేదని పేర్కొన్నారు. బయ్యారం ఉక్కు , కాజిపేట కోచ్ ఫ్యాక్టరి మంజూరు చేయలేదని పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులనే బిజేపి కాంగ్రెస్ వాళ్లు బీ ఫార్మ్ ఇచ్చి పోటీలో ఉంచారని ఎద్దేవ చేశారు.

**బీఆర్ఎస్ కు ఓటు వేసి గెలిపించాలి: డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్**

ప్రతి ఒక్కరూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కృషి చేసిన భారత రాష్ట్ర సమితి పార్టీ కి ఓటు వేసి గెలిపించాలని బీఆర్ఎస్ వరంగల్ ఎంపి అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ కోరారు. సమావేశంలో పాల్గొన్న డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ మాట్లాడుతూ 23వ తేదిన వర్ధన్నపేట నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశానికి భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరవుతారని తెలిపారు. బిజేపి పార్టీ అభ్యర్థి ఆరూరి రమేష్ ఓ భూ కబ్జాదారు అని ఆరోపించారు. ఆరూరి రమేష్‌ను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే గా గెలిపిస్తే నియోజకవర్గం చుట్టూ భూములు ఆక్రమించారని తెలిపారు. బీజేపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు చేసింది ఏమి లేదని విమర్శించారు. సమావేశంలో శాసన మండలి డిప్యూటి చైర్మన్ బండా ప్రకాశ్ , ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మాజీ కుడా చైర్మన్లు సుందర్ రాజ్ యాదవ్, మర్రి యాదవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా మహావీర్ జైన్ జయంతి వేడుకలు

డోర్నకల్ ఏప్రిల్ 21: మేజర్ న్యూస్ (సూర్య): డోర్నకల్ మండల కేంద్రంలో జైన్ మార్వాడి సమాజ్ ఆధ్వర్యంలో జైనమతస్తుల ఆరాధ్య దైవం మహావీర్ జైన్ భగవాన్ జయంతి వేడుకలను ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై మహావీర్ జైన్ భగవాన్ విగ్రహాన్ని పెట్టి జైన్ మందిరం నుండి మెయిన్ బజార్ గాంధీ సెంటర్,బ్యాంక్ స్ట్రీట్,సెకండ్ మెయిన్ రోడ్ మీదగా భారీ ర్యాలీని నిర్వహించారు.ఈ ర్యాలీలో మార్వాడి మహిళలు చేసిన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. జై బోలో మహావీర్ జైన్ భగవాన్ కి జై అనే నినాదాలు పట్టణ పురవీధుల్లో మారుమోగిపోయాయి. అనంతరం ర్యాలీ జైన మందిరానికి చేరుకొని మందిరంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు.ఈ సందర్భంగా జైన్ మార్వాడి పెద్దలు మాట్లాడుతూ మహావీర్ జైన్ చూపిన శాంతి మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని సూచించారు. కార్యక్రమంలో కాలా.పద్మం కుమార్ జైన్ కాలా.రమేష్ కుమార్ జైన్ కాలా.మహేందర్ కుమార్ జైన్ ,కిషోర్ కుమార్ జైన్, సునీల్ పాట్ని ,సుమీర్ చంద్ జైన్,సుశీల్ కుమార్ జైన్, యశోద కుమార జైన్,సంజయ్ కుమార్ పాట్నీ,సుధీర్ కుమార్ పార్నీ,ఆశిష్ కుమార్ జైన్ ఆనంద్ కుమార్ జైన్ తోపాటు జైన్ మార్వాడి మహిళలు పాల్గొన్నారు.





## పకృతి వనాలు వెలవెల

వెంకటాపురం నూగూరు ఏప్రిల్ 21 మేజర్ న్యూస్ సూర్య: పల్లె ప్రకృతి వనాలు నేడు వెలవెలబోతున్నాయి. పట్టణాల్లో మాదిరిగానే ఇక్కడ కూడా పచ్చదనం, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు గత ప్రభుత్వం ఏర్పాటు చేసింది. హరితహారంలో భాగంగా ఏర్పాటు చేసిన వాటి నిర్వహణను అధికారులు పట్టించుకోవడం లేదు. ఎండాకాలంలో చాలా గ్రామాల్లో నీటి ఎద్దడి మూలంగా జలం పోయకపోవడంతో మొక్కలు ఎండిపోతున్నాయి. అయితే సర్పంచ్ల పాలన ముగియడంతో ప్రత్యేకాధికారులు నియమితులయ్యారు. దీంతో ఒక్కో అధికారికి మూడు నుంచి నాలుగు గ్రామాలను కేటాయించారు. వారు ఆయా గ్రామాల వైపు కన్నెత్తి కూడా చూడటం లేదని, కేవలం వారి మాతృశా పరిమితమవుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

## ఆరూరి గెలుపుకు కోసం ఇంటింటి ప్రచారం



గీసుగొండ :మేజర్ న్యూస్ సూర్య,ఏప్రిల్ 21, గీసుగొండ మండల కేంద్రంలో బీజేపీ ఎంపీ అభ్యర్థి ఆరూరి రమేష్ కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెసరు విజయ చందర్ రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు .ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా విజయ చందర్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ అధికారం లోకి వస్తే దేశం తో పాటు రాష్టం లో అభివృద్ధి పనులు జరుగుతాయని, యువతకు ఉద్యోగాలు వస్తాయని అన్నారు.కార్యక్రమంలో పరకాల నియోజకవర్గ కన్వీనర్ ముల్క ప్రసాద్,శ్రీకాంత్,వెంకటేశ్వర్లు, అనిల్,రఘు, గోపి, అభినవ్,రజిత, సరిత పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి దంపతులు




ఖానాపూర్ ఏప్రిల్ 21సూర్య న్యూస్ : ఖానాపురం మండలంలో గల పెద్ది రంగారెడ్డి గార్డెన్ లో బుధరావుపేట సర్పంచ్ కాస ప్రవీణ్-మంజుల ప్రధమ పుత్రిక జరిగిన వివాహ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్ మరియు ఖానాపురం ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు మరియు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తినీ శ్రీనివాస్ మరియు మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకట నర్సయ్య మరియు ప్రజా ప్రతినిధులు ముఖ్య కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

డోర్నకల్ ఏప్రిల్ 21: మేజర్ న్యూస్ (సూర్య): డోర్నకల్ మండలంలోని చిన్న తండలో జరిగిన బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవానికి డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ముఖ్యఅతిథిగా హాజరుకాగా పురోహితులు తండావాసులు మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ కి ఘన స్వాగతం పలికారు. చిన్నతండాలో ప్రతిష్టించిన బొడ్రాయి వద్దకు వెళ్లి మొక్కులను సమర్పించు కున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తండావాసులను చల్లగా చూడాలని నియోజకవర్గం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నాట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తండావాసులు యువకులు పాల్గొన్నారు..



# దేశంలో మత రాజకీయాలను విద్వేష మతకల్లోలాలను సృష్టిస్తున్న బిజెపి పార్టీ




## ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్

గూడూరు ఏప్రిల్ 21 మేజర్ న్యూస్ (సూర్య): దేశంలో బిజెపి మత రాజకీయాలను ద్వేషప్ మతకల్లోలను సృష్టిస్తూ దేశ ప్రజల మీద భారం విధిస్తున్నా ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ అన్నారు మండలంలో ఆదివారం రోజున రమేష్ చందర్ రెడ్డి అధ్యక్షతన మండల అధ్యక్షుడు చిట్టి వెంకన్న ఆధ్వర్యంలో కోబల్ తండ,చిన్న ఎల్లాపూర్, భూపతి పేట గ్రామాల నుండి 200 కుటుంబాలు ముకుమ్మడిగా టిఆర్ఎస్ బిజెపి పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరగా మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ పార్టీలో చేరిన కార్యకర్తలకు కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపి అభ్యర్థి బలరాం నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను కూడా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి వారి యొక్క నమ్మకాన్ని నిలబెట్టుకున్నామనిమాట ఇచ్చిన విధంగా తుక్కుగూడలో ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసి ప్రజల్లో ఎంతో ఆదరణ పొందిందని దేశంలో బిజెపి మత రాజకీయాలను విద్వేష మతకల్లోలాలను సృష్టిస్తూ దేశ ప్రజల మీద భారం విధిస్తూ నిరుద్యోగ యువతను మరింత అతలాకుతలం చేస్తూ వారి యొక్క కక్షపూరితమైన రాజకీయాలకు తగిన బుద్ధి గుణపాఠం చెప్పి ఆ పార్టీనీ భూస్థాపితం చేయాలని రానున్న రోజుల్లో కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు నాయకుడికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని.

ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ నాయకులు అలాగే మండల నాయకులు మండల యూత్ నాయకులు గ్రామ నాయకులు తండావాసులు మరియు మహిళా మణులు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





# రెండు ద్విచక్ర వాహనాలు ఢీ ఒకరు మృతి

## నలుగురికి తీవ్ర గాయాలు

డోర్నకల్ ఏప్రిల్ 21: మేజర్ న్యూస్ (సూర్య): అతివేగంగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన డోర్నకల్ శివారు గ్యాస్ గోడౌన్ సమీపంలో జరిగింది ఈ సంఘటనకు సంబంధించి ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి డోర్నకల్ వైపు నుండి మహబూబాబాద్ వైపు వెళుతున్న ద్విచక్ర వాహనము ఉయ్యాలవాడవైపు నుంచి డోర్నకల్ వస్తున్నా ద్విచక్ర వాహనము ఎదురెదురుగా వచ్చి ఢీకొనడంతో డోర్నకల్ మండలం వెన్నారం శివారు రాము కుంట తండాకు చెందిన తేజావత్.యశ్వంత్ 23 అనే యువకుడు అక్కడికక్కడే ధ్మృతి చెందాడు.వెన్నారం శివారు రామకుంట తండాకు చెందిన మంగీలాల్ కు ఖమ్మం జిల్లా కాశిరాజుగూడెం సమీపంలోని అరకోడు తండాకు చెందిన మోహన్ లకు తీవ్ర గాయాలు కాగా పార్వతి అనుష లకు స్వల్ప గాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న డోర్నకల్ ఎస్సై తిరుపతి సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలను వివరాలను సేకరించారు. గాయపడ్డ



క్షతగాత్రులను 108 ద్వారా ఎస్ఐ మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి క్షతగాత్రులకు చికిత్స అందిస్తున్నారు అతివేగంగా ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా వచ్చి ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

## సీసీ రోడ్డు పక్కనే

# ప్రమాదకరంగా వ్యవసాయ బావి...!

**సీసీ రోడ్డుకు వ్యవసాయ బావికి మధ్యన గోడను నిర్మించాలని కోరుతున్న తండావాసులు**



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని అమృతతండా గ్రామంలో సీసీ రోడ్డును ఆనుకొని పక్కనే ఓ వ్యవసాయ బావి ప్రమాదకరంగా మారింది.రోడ్డు ప్రక్కన పాత వ్యవసాయ బావి పక్క నుండి తండా వరకు ఏడాది క్రితం సీసీ రోడ్డును నిర్మించారు. రోడ్డు నిర్మాణ సమయంలో తండావాసులు అడ్డుకోవడంతో రోడ్డుకు బావికి మధ్యన గోడ కడుతామని అధికారులు చెప్పినట్లు తండావాసులు తెలిపారు. పెద్ద వాహనాలు వచ్చినప్పుడు ఎదురుగా వాహనం వస్తే రోడ్డు దిగే పరిస్థితి లేదని అంతేకాక రాత్రి వేళల్లో వాహనాలు వెళ్ళినప్పుడు తెలియక రోడ్డు దిగితే వ్యవసాయ బావిలో పడే ప్రమాదం ఉందని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. ప్రస్తుతం బావికి ముందు ఇనుప కంచెను ఏర్పాటు చేసినా ప్రయోజనం లేకుండా పోతుందన్నారు. ప్రమాదం జరిగితే ఆ కంచే ఉండే పరిస్థితి లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో పలు మార్లు సంబంధిత అధికారులకు చెప్పినా పట్టించుకోనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి ప్రమాదాలు జరగక ముందే ప్రమాదకరంగా మారిన వ్యవసాయ బావికి, సీసీ



రోడ్డుకు మధ్య అడ్డుగా గోడను నిర్మించాలని స్థానికులు తండావాసులు, కోరుతున్నారు.

# సీనియర్ నాయకులు నాయిని శ్రీపాల్ రెడ్డికి మాతృవియోగం

### మృతదేహానికి నివాళులర్పించిన

### ఎమ్మెల్యే మురళి నాయక్, బలరాం నాయక్

నెల్లికుదురుఏప్రిల్ 21 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోనినైనాల గ్రామానికి చెందినమండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులునాయిని శ్రీపాల్ రెడ్డిమా తృమూర్తి మాజీసర్పంచ్ నాయినిఉషారాణి అనారోగ్యంతో ఆదివారం మృతి చెందిన విషయం తెలుసుకున్న మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యమురళి నాయక్,జిల్లా డిసిసి అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చంద్రారెడ్డి





,మాజీ కేంద్రమంత్రి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిపోరిక బలరాం నాయక్ వేరువేరుగానైనాల గ్రామంలోనాయినిఉషారాణి భౌతికదేహానికిపూల మాలలు వేసి నివాళులర్పించారు.వారితో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుఎదల్లయాదవ రెడ్డి ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాయిని సత్యపాల్ రెడ్డి,మాజీ జెడ్పిటిసిహెచ్ వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్,మాజీ సర్పంచ్ పట్నం శెట్టి నాగరాజు,రాష్ట్రఎంపీటీసీల ఫోరంనాయకులు పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరి కుంట్ల మౌనేందర్,కిసాన్ మండల అధ్యక్షుడుసలుగుపూర్ణచందర్,ఓబీసీ మండల అధ్యక్షులుఆకులనరసయ్య,నైనాల గ్రామ శాఖ అధ్యక్షులుయాసంయాకయ్య,మేత రాజు పల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు వెలిశాలదేవేందర్ నాయకులుగజ్జి గోవర్ధన్,పిట్టల మురళి, ఆకులకొమురయ్య,హెచ్ రవి, తదితరులుఉన్నారు.

## బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం మొదలు



డోర్నకల్ ఏప్రిల్ 21 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాలోత్ .కవిత గెలపుకై డోర్నకల్ మండలంలో మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ డోర్నకల్ మండల అధ్యక్షులు నున్నా.రమణ, పట్టణాధ్యక్షులు విద్యాసాగర్ ఓ ప్రకటణలో తెలిపారు. ఈ నెల 26వ తేది ఉదయం 8 గంటలకు చిల్కోయలపాడు గ్రామం నుండి ఈ ప్రచార కార్యక్రమం మొదలౌతుందని తెలిపారు.మండల పర్యటన వివరాలు ఇలా ఉన్నాయి26వ తేది పర్యటన చిల్కోయలపాడు, మన్నె గూడెం, అందనాలపాడు, మోదుగుగడ్డతండా, రావిగూడెం, ముల్కల పల్లి, తోడెళ్ళగూడెం,రాముతండ, వెన్నారం, బుర్గుపాడు, దుబ్బతండా ,కన్నెగుండ్ల, చిల్కోడు,తెల్లబండతండా. 27వ తేది షెడ్యూల్ ఉయ్యాలవాడ,గుర్రాలకంట తండా, చాంప్ల తండా, కస్నతండా, పాత దుబ్బతండా, కోత్తదుబ్బతండా, హున్యతండా, లింబ్యతండా, గొల్ల చర్ల, ఫకీరతండా, పెరుమండ్లసంకీసా, బొడ్రాయితండా, జోగ్యతండా, మల్లా యికుంటతండా 28వ తేది షెడ్యూల్ తహాసిల్దార్ బంజర, అమ్మపాలెం, డోర్నకల్ గ్రామాల్లో సాగుతుందని తెలిపారు.

## 'ముద్ధసాని' వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి

## నూతన వధూవరులకు ఆశీర్వాదం



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి - శారద రెడ్డి దంపతుల కుమారుడు రాహుల్ రెడ్డి  అనుముల మోహన్ రెడ్డి-రాణి రెడ్డి దంపతుల కూతురు సుచిత రెడ్డితో రిసెప్షన్ వేడుకలు శనివారం రాత్రి హనుమకొండలోని ఆకుతోట కన్వెన్షన్ హాల్లో జరిగాయి.ఈ వివాహ వేడుకల్లో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గార్లపాటి గీతారెడ్డి, శరత్ చంద్రారెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ, మండల నాయకులు,  తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన



మరిపెడ,ఏప్రిల్ 21,మేజర్ న్యూస్(సూర్య): మరిపెడ మండలం లూనావత్ తండా గ్రామపంచాయతీలో ఆదివారం ఘనంగా ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన వేడుకలను  నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ స్వామి వారి అనుగ్రహంతో గ్రామ ప్రజలు పాడి పంటలతో సిరిసంపదలతో సుభిక్షంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ దాత మాజీ సర్పంచ్ లూనావత్ వీరమల్లు కవిత దంపతులు,స్థలదాత విలెందర్ జ్యోతి దంపతులు, మైక్ సెట్ దాత ఎల్ .భోజ్యా, వెండి కిరీటం,కళ్ళు దాత ఎల్. రూప్లా, శటగోపం దాత లకావత్ బాల,హారతి పల్లెం దాత భానోతు నాగులు సునీత దంపతులు,కుందులు దాత లూనావత్ వీరన్న, 15వేల వెండి ఆభరణాల దాత మాలి ప్రతాప్ సింగ్ అన్నమ్మ దంపతులు,యూత్ అధ్యక్షులు లూనావత్ సురేష్,గ్రామస్తులు,భక్తులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే దొంతి



నర్సంపేట ఏప్రిల్ 21 మేజర్ న్యూస్ (సూర్య ): పట్టణానికి చెందిన రామగోని వెంకటేశ్వర్లు గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆదివారం చిత్రపటానికి పూలమాల వేసి ఆయన కుమారులు రామగోని రాజేష్, రాజ్ కుమార్, కుటుంబ సభ్యులను స్థానిక ఎమ్మెల్యే పెద్దలు దొంతి మాధవరెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపెల్లి రవీందర్ రావు, నర్సంపేట మాజీ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, స్థానిక కౌన్సిలర్ ములుకల వినోద-సాంబయ్య, చింతల సాంబరెడ్డి,పాలాయి రవికుమార్, కత్తి కిరణ్ గౌడ్, వైనాల అశోక్, తుమ్మలపెల్లి సందీప్, 20వ వార్డు అధ్యక్షులు రామగోని శ్రీనివాస్, బిట్ల మనోహర్, కొలువుల గోపి, పాల్గొన్నారు.

## ఎండను సైతం లెక్కచేయకుండా పార్లమెంటు ఎంపీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్



మహబూబాబాద్, రూరల్, ఏప్రిల్21,మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ మండల కేంద్రంలోని పలు గ్రామాల్లో ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎండని సైతం లెక్కచేయకుండా రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే లక్ష్యంగా తండాల్లో గ్రామాల్లో డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమంలో తీవ్రంగా శ్రమిస్తున్న మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ పార్లమెంట్ ఎన్నికల్లో కచ్చితంగా ప్రతి కార్యకర్త ప్రతి నాయకుడు కష్టపడి అహంకృషిలా పనిచసి ప్రియతమ నాయకుడు రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్క ఎంపీ అభ్యర్థిని గెలిపించవలసిందిగా కోరారు ఈ యొక్క మహబూబాబాద్ నియోజకవర్గం నుండి ఎంపీ బలరాం నాయక్ ని బారి మెజార్టీతో గెలిపించాలని అదేవిధంగా ఈ యొక్క గెలుపును సోనియా గాంధీ కి మరియు రేవంత్ రెడ్డి కి రాహుల్ గాంధీ కి బహుమతిగా ఇవ్వాలని అక్కడ ఉన్నటువంటి నాయకులను కార్యకర్తలను మరియు ప్రచారంలో పాల్గొన్నటువంటి మహిళల మనులను కోరారు మానుకోట గడ్డ అంటే కాంగ్రెస్ పార్టీ యొక్క అడ్డగా మార్చాలని ఏ ఒక్క నాయకుడైనా కార్యకర్త అయినా సరే పార్టీకి వ్యతిరేక కార్యకలాపాలు చేపడితే మాత్రం ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు రానున్న రోజుల్లో కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు నాయకుడికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని వారికి మంచి స్థానం దక్కుతుందని వ్యాఖ్యానించారు ఈ యొక్క పార్లమెంట్ ఎన్నికల ఇంటింటి ప్రచార కార్యక్రమం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ నాయకులు అలాగే మండల నాయకులు మండల యూత్ నాయకులు గ్రామ నాయకులు తండావాసులు మరియు మహిళా మణులు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# భూమి పై పెట్టుబడి పెట్టించి మోసం చేశారు

**బాధితుడు సూర్య నారాయణ**

**మీడియా సమావేశం జరుగుతుండగానే బాధితుడికి బెదిరింపు కాల్ ?**

**పనిచేయని పెద్దమనుషుల తీర్మానాలు**

**తనకు న్యాయం చేయాలంటూ బాధితుడి వేడుకోలు**



గీసుగొండ మేజర్ న్యూస్ ,ఏప్రిల్ 21: గీసుకొండ మండలం ఊకల్ క్రాస్ వద్ద ధర్మారంకు చెందిన ఓ విద్యా సంస్థ చైర్మన్ సూర్యనారాయణ విలేకరుల సమావేశంలో తన గోడు వెళ్లబోసుకున్నాడు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనాయమాకుల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చిన్ని 15వ డివిజన్ కు చెందిన బిఆర్ఎస్ మహిళ అధ్యక్షురాలు భూమి పేరిట తనకు రిజిస్ట్రేషన్ చేస్తామని మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశాడు. ఊకల్ హావేలి లోని సర్వే నెంబర్ 11 లో శిరీష నవనీతం, శివాని లకు చెందిన ఎకరం భూమిని 83 లక్షలకు అగ్రిమెంట్ పై తీసుకున్నామని ,పెట్టుబడిగా 36 లక్షలు చిన్ని ద్వారా పట్టదారులకు చెల్లించానని తెలిపారు. తన పేరు పై రిజిస్ట్రేషన్ చేస్తామని చెప్పి అగ్రిమెంట్ చేశారని, రిజిస్ట్రేషన్ మాత్రం తనకు తెలియకుండా వారి పేరుపై చేసుకున్నారని తెలిపారు. .అదే సర్వే నెంబర్ లోని 2000 గజాలు ముంత రాజయ్య బ్రదర్స్ చెందిన భూమిని గజానికి 2500 చొప్పున రిజిస్ట్రేషన్ చేస్తామని సదరు వ్యక్తులు తనకు చెప్పారని..ఈ భూమిలో చిన్ని,సదరు మహిళ కొంత పెట్టుబడి పెట్టారని తెలిపారు.ఇదే విషయమై భూమిలో పెట్టుబడి పెట్టిన తనకు రిజిస్ట్రేషన్ చేస్తామని ఎందుకు చేయలేదని నిలదీశారు.రోజులు జరిగే కొద్దీ విషయం పెద్దమనుషుల వద్దకు వెళ్లింది. పెద్దమనుషుల సమక్షంలో ఆరుసార్లు తీర్మానాలు జరిగాయని, తీర్మానాలు తనకేం న్యాయం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. తన పేరు మీద రిజిస్ట్రేషన్ చేయాల్సిన భూమిని వారు తెలియకుండా వారి పేర్లపై రిజిస్ట్రేషన్ చేసుకుని ప్లాట్లుగా విభజించి అమ్ముకున్నారని బాధితుడు విలేకర్లతో తన గోడు వెళ్లబోసుకున్నాడు. డిమాండ్ ఉన్న ప్లాట్ లను వారు అమ్ముకొని ,చివరికి తక్కువ ధర కలిగిన మిగిలిన ప్లాట్ లు తీసుకోని సెటిల్ మెంట్ చేసుకోవాలని ,లేకుంటే ఎం చేస్తావో చేసుకోని బెదిరిస్తున్నట్లు తెలిపాడు.పెద్ద మనుషులు సైతం సదురు వ్యక్తులకే మద్దతు తెలుపుతున్నారని విలపించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంని కానీ ముఖ్యమంత్రి విమర్శించే స్థాయి

# బిఆర్ఎస్ నాయకులకు లేదు ఎమ్మెల్యే మురళి నాయక్



మహబూబాబాద్, రూరల్, ఏప్రిల్21,మేజర్ న్యూస్ (సూర్య):ఆదివారం జరిగిన ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ప్రెస్ మీట్ జరిగింది.ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూశుక్రవారం జరిగిన భారీ బహిరంగ సభ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వాక్యాలు చేసినటువంటి స్థానిక ఎమ్మెల్సీలు తక్కలపల్లీ రవీందర్రావు, సత్యవతి రాథోడ్, చేసిన వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి బిఆర్ఎస్ నాయకులు లేదని పది సంవత్సరాలు పరిపాలించినా బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని నమ్మలేకనే ప్రజలు బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఇంటికి పంపించారని అటువంటి నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం పై బురదజల్లే మాటలు మానుకోవాలని లేకుంటే ప్రజలే మరొకసారి గట్టిగా బుద్ధి చెప్తారని, సంక్షేమ పథకాలలో ముందుకు దూసుకుపోతూ.. దేశానికి ఒక ఆదర్శంగా నిలుస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయన భాష గురించి, ఆయన పరిపాల గురించి మాట్లాడే అర్హత బిఆర్ఎస్ లో ఉన్నటువంటి నాయకులకు లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాలిగోటి కూడా ఎవరు కూడా సరిపోరని ఘాటుగా వాక్యాలు చేయడం జరిగింది. ఎమ్మెల్యే గారు ఎన్టీఆర్ స్టేడియంలో సభ అత్యంత విజయవంతంగా జరిగిందని ఆ సభ విజయవంతం కావడంతో చూసి ఓర్వలేకే ఇటువంటి వాక్యాలు చేస్తున్నారని.. మండిపడ్డారు పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వానికి పెద్ద పిటా వేయడం ఖాయమని రాష్ట్రంలో 15 సీట్లు కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం పక్కా అని కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం పక్కా అని ఇక బిఆర్ఎస్ మూట ముల్ల సర్దుకోనీ ఇంట్లో కూర్చోవాలి అని, మాట్లాడడం, జరిగింది. అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘణపురపు అంజయ్య ఆధ్వర్యంలో నిర్వహించినా ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు, టీపిసిసి అధికర ప్రతినిధి చుక్కల ఉదయ్ చందర్,పి సిసి సభ్యులు దాశ్రు నాయక్, వార్డు కౌన్సిలర్ నాగమణి శ్రీను, గోడుగు శీను, కేసముద్రం మండల ప్రెసిడెంట్ అల్లం నాగేశ్వరావు, నెళ్ళ కుదురు మండల ప్రెసిడెంట్ గొల్లపల్లి ప్రభాకర్ నాయకులు, బండారు వెంకన్న తదితరులు పాల్గొన్నారు,

## 56వ డివిజన్ నూతన అధ్యక్షునిగా కొంకా హరిబాబు

హనుమకొండ టౌన్, ఏప్రిల్ 21, మేజర్ న్యూస్: వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 56 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షునిగా నియామకమైన కొంకా హరిబాబుకు నియామక పత్రాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ డివిజన్లో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మన్నె బాబు రావు, డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రుద్రోజు మనింద్రణాత్ , జనుప సారంగపాణి , భూక్యా విజయ్ కుమార్ , చిలువేరు శ్యామ్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## పశువుల అక్రమ రవాణాపై

# పోలీసుల ఉక్కుపాదం





### అదుపులోకి 5 గురు నిందితులు... 54 పశువుల స్వాధీనం

గోవిందరావుపేట, ఏప్రిల్ 21 (మేజర్ న్యూస్ సూర్య): అక్రమ పశు రవాణాపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపుతున్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆదివారం తెల్లవారుజామున పసరా ఎస్సై అచ్చ కమలాకర్ తన సిబ్బంది తో కలిసి పసర పోలీస్ స్టేషన్ పరిధిలో గోవిందరావు పేట గ్రామం లో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా 3 వాహనాలు అనుమానాస్పద స్థితిలో ములుగు వైపు వెల్లుచుండగా ఎస్సై వాటిని వెంబడించి పట్టుకొని చూడగా 3 వాహనాల్లో మొత్తంగా 54 పశువులు బందించబడి ఉండటాన్ని గుర్తించారు. సదరు వ్యక్తులను ఎస్సై విచారించగా వారు ఆ పశువులను చర్ల నుండి అక్రమ రవాణా చేస్తున్నమాని ఒప్పుకోవడంతో ఎస్సై నిందితులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పశువులను అక్రమ రవాణా చేయడం చట్టరీత్యా నేరమని ఎవరైనా ఇటువంటి వాటికి పాల్పడితే కఠినంగా శిక్షింప బడుతారని హెచ్చరించారు కాగా పోలీసు అదుపులో తీసుకున్న వారిలో బుధరావుపేట గ్రామానికి చెందిన గుగులోత్ బాలాజీధరమ్, కొమ్మల గ్రామానికి చెందిన సోత్ శ్రీను, పల్లె ప్రభుదేవ, మల్లంపల్లి గ్రామానికి చెందిన ఎదునూరి యుగేందర్, జంగాలపల్లి గ్రామానికి చెందిన కనకమ్ నరేష్ లో ఉన్నారు చేసి దర్యాప్ చేస్తున్నామని ఈ సందర్భంగా ఎస్సై వివరించారు



### ములుగు జిల్లా లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన భవన ప్రారంభం

ములుగు, సూర్యప్రతినిధి ఏప్రిల్ 21 (మేజర్ న్యూస్): ములుగు జిల్లాలోని జాకారం సమీపంలో ములుగు జిల్లా లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన నూతన భవనం జిల్లా అధ్యక్షులు వేములపల్లి రాజు, కమిటీ సభ్యులు, లారీ ఓనర్స్ తో కలిసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ జిల్లా లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సహకారంతో భవన నిర్మాణం చేపట్టడం జరిగిందని, ములుగు పట్టణంలో లారీ ఓనర్స్ కు లారీలను పార్కింగ్ చేసుకునేందుకు స్థలం లేక చాలా ఇబ్బందులను ఎదురుకునేవారిమని, అలాంటి సమస్యలను ఎదుర్కోకుండా సొంత స్థలం ఏర్పాటు చేసుకుని భవన నిర్మాణం, వాహనాల పార్కింగ్ స్థలం ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందనీ తెలిపారు. భవన నిర్మాణానికి సహకరించిన జిల్లా లారీ ఓనర్స్ అందరికీ అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో జిల్లా లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరింత అభివృద్ధి చెందేందుకు ఓనర్స్ అందరూ సహకరించాలని రాజు కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కోనేరు చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు షేక్ ఖాజా పాషా, జనరల్ సెక్రెటరీ సుంకర రంగ రామకృష్ణ, జాయింట్ సెక్రటరీ మంచోజు బ్రహ్మాచారి, సయ్యద్ కుతుబుద్దీన్, బద్దం దామోదర్ రెడ్డి, హరికృష్ణపు కరుణాకర్, సహాయ కమిటీ కోడే రాంబాబు, తుమ్మ సంజీవరెడ్డి, ఎడవల్లి వెంకటరెడ్డి, ఎర్రం సమ్మయ్య, లారీ ఓనర్స్ పాల్గొన్నారు.



# గీసుగొండ లో జరిగే దళిత ఆత్మగౌరావ సభను విజయవంతం చేయాలి

### టిపిసిసి ప్రచార కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ గాదె దయాకర్

గీసుగొండ మేజర్ న్యూస్ సూర్య :ఏప్రిల్ 21,గీసుగొండ మండలంలోని సదాశివ ఫంక్షన్ హాల్ లో వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ దుపాకీ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా టీపీసీసీ ప్రచార కమిటీ కో-ఆర్డినేటర్ ప్రో. గాదె దయాకర్ మాట్లాడుతూ పరకాల నియోజకవర్గ ఎస్సీ విభాగం వారు నిర్వహిస్తున్న దళిత ఆత్మగౌరవ సభ ఈనెల 23వ తేదీన ఉదయం 9 గంటలకు గీసుగొండ కోనాయిమాకుల లోని పి ఎస్ ఆర్ (ౖఖిఖ ) గార్డెన్లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ,వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య, కాంగ్రెస్ పార్టీ దళిత విభాగం నాయకులు పాల్గొంటారని తెలిపారు. పరకాల నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దళిత నాయకులు పరకాల నియోజకవర్గం లోని గీసుగొండ సంగేమ్, ఆత్మకూర్, దామెర పరకాల రూరల్, టౌన్ నడికూడా, 15, 16, 17 డివిజన్ ల దళిత నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున హాజరు కావాలని, దళితుల పట్ల విషం చిమ్ముతున్న బీజేపీ బి.ఆర్. యస్. పార్టీ అసత్య ప్రచారాలను అరికట్టడానికి పరకాల దళితులంతా ఐక్యమత్యం కలసి కట్టుగా పని చేసి కడియం కావ్య ని గెలిపించే విధంగా ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పని చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పరకాల నియోజకవర్గ అధికార ప్రతినిధి చాడ కొమురు రెడ్డి, దళిత నాయకులు మాజీ ఎంపీపీ జన్ను మల్లయ్య, దళిత రత్న కేదాసి మోహన్, నగరపు స్వామి, గొర్రె రాజు, పోలేపాక శ్రీనివాస్, వల్లెం సుధాకర్, కొమ్ము శ్రీకాంత్, నామిండ్ల కిల్మెంట్, ల్యేదెలా చిన్ని,కృష్ణం రాజు, రాజేష్, వడ్డేపల్లి శ్రీనివాస్, ఇనుములా నాగేశ్వర్ రావు, సుధాకర్, జన్ను రాజు, బిర్రు ప్రసాద్, శ్యామ్ భార్యాత్వజ్ తదితరులు పాల్గొన్నారు.





## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో భారీ చేరికలు

### కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కేఆర్ నాగరాజు

హనుమకొండ టౌన్, ఏప్రిల్ 21, మేజర్ న్యూస్: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 3వ డివిజన్ కార్పొరేటర్ జన్ను షీభరాణి అనిల్ కుమార్, మైనారిటీ నాయకులు షేక్ ఆదామ్ అలీ ,ఉస్మాన్ అలీ లా ఆధ్వర్యంలో 50 మంది బిఆర్ఎస్ పార్టీ కి చెందిన మైనారిటీ నాయకులు, యూత్ నాయకులు హనుమకొండ సుబేదారిలోని వర్ధన్నపేట క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరుతున్న వారికి ఎమ్మెల్యే నాగరాజు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో చేరిన వారందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానని రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ పాత కొత్త అనే విభేదాలు లేకుండా కలిసికట్టుగా పనిచేసి వరంగల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో 3వ డివిజన్ కార్పొరేటర్ జన్ను శీభరాణి అనిల్ కుమార్, వరంగల్ మండల అధ్యక్షుడు జన్ను సుధాకర్, చిలుక రవికుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అతి పేద్ద చేప...!



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని మగ్ధుంపురం గ్రామ శివారు లోని ఊర చెరువులో ముదిరాజ్ కులస్తులు ఆదివారం చేపలను పట్టారు. వేసవి కాలం కావడంతో మండుతున్న ఎండలకు ఊర చెరువులోని నీళ్లు రోజురోజుకు తగ్గుముఖం పడుతున్నాయి. దీంతో ముదిరాజ్ కులస్తులు ఊర చెరువులోని చేపలను వలల సహాయంతో పట్టారు. కిలో చేపను రూ. 100 కే అమ్మకాలు చేపట్టడంతో గ్రామస్తులు, చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున కొనుగోలు చేశారు. 8 కిలోలు ఉన్న అతి పే...ద్ద బొచ్చె చేపను మగ్ధుంపురం గ్రామానికి చెందిన కోన్ రెడ్డి రాకేష్ రెడ్డి రూ.800 కు కొనుగోలు చేసినట్లు తెలిపాడు.

## ఘనంగా కంతమహేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట



పర్వతగిరి( ఏప్రిల్ 21) సూర్యా న్యూస్: మండల కేంద్రంలో కంతమహేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట ఆదివారం గౌడ కులస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కంతమహేశ్వర స్వామి సమేత సురమాంబ వనం ఎల్లమ్మ, వనం మైసమ్మ విగ్రహాలను పూజారులు ప్రతిష్టించారు. అనంతరం విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంతమహేశ్వర స్వామి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు తీగల వీరస్వామి గౌడ్, గౌడ సంఘం అధ్యక్షుడు పుల్లూరి సారయ్య గౌడ్, గౌరవ అధ్యక్షులు రంగు జనార్దన్ గౌడ్, రంగు కుమార్ గౌడ్, ఉపాధ్యక్షుడు రంగు కుమారస్వామి, దయాకర్ గౌడ్, శ్రావణ్ గౌడ్, వడ్డీ వెంకన్న గౌడ్, చిర్రా శేఖర్ గౌడ్, రంజిత్ గౌడ్, కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వర్గ పోరు లేకుండా ఐక్యంగా పోరాడాలి



### మాజీ మంత్రి సత్యవతి రాథోడ్

### బారాస సన్నాహక సమావేశంలోముఖ్య నాయకులు

### ఐక్యంగా పోరాడితే గెలుపు మనదే

నెల్లికుదురు ఏప్రిల్ 21 మేజర్ న్యూస్(సూర్య) భారసాలోవర్గ పోరు లేకుండా ఐక్యంగా పోరాడితే గెలుపు మనదే అనిమాజీ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని బారాస కార్యాలయంలోమండల సన్నాహక సమావేశ సభాధ్యక్షులుపరుపాటి వెంకట్ రెడ్డిఅధ్యక్షతనజరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగామాజీ మంత్రి సత్యవతి రాథోడ్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్,బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోతు కవితపాల్గొని మాట్లాడుతూబారాస ప్రభుత్వగత పరిపాలనదృష్టిలో ఉంచుకొనిప్రస్తుత వందరోజుల కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరుపోల్చుకొనిఅన్ని సౌకర్యాలు అందించినభారాస ప్రభుత్వాన్ని తిరిగి తీసుకురావాలనిఅన్నారు.పార్లమెంట్ ఎన్నికలలోబారాసవిజయభేరి మోగించాలంటే ఎంపీ అభ్యర్థిమాలోతుకవితకు ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు.గత ప్రభుత్వంలోఅన్ని పథకాలతో పాటుచెరువులు నిండినీటి కొరత లేకుండారైతులువంటలు పండించుకునే వారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండిచెరువులు ఎండిపోయాయని వారు ఇచ్చిన హామీలు కూడాఎంతవరకు నెరవేరుస్తున్నారనిదృష్టిలో ఉంచుకొనిఎంపీ అభ్యర్థి కవితనుతిరిగి ఎంపీగా గెలిపించుకోవాలనిఅన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసిమేకపోతుల శ్రీనివాస్ రెడ్డి,ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి,ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు బత్తిని అనిల్ గౌడ్,కసర బోయిన విజయ్ యాదవ్,కొమ్ము అనిల్,పిఎసిఎస్ చైర్మన్లు గూండా వెంకన్న,దేవేందర్ రావు,వైస్ చైర్మన్ బొజ్జ నాయక్,పట్టణ అధ్యక్షులుగొట్టిముక్కుల ఆది రెడ్డి,మంద అశోక్,నాయకులుయాసం రమేష్,పులి రామచంద్ర, బిక్కు నాయక్,నల్లాని నవీన్ రావ్,ఘోరండ్ల గణేష్,ఎడ్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు .

# పిల్లలపై వీధి కుక్కల దాడి

### -ప్రజల భయభ్రాంతులకు గురిచేస్తున్న వీధి కుక్కలు

### -అధికారులు తగు చర్యలు తీసుకోవాలి





ఖానాపర్ ఏప్రిల్ 21 సూర్య న్యూస్ : ఖానాపూర్ మండలం లో అశోక్ నగర్ రోడ్లపై ఆడుకుంటున్న చిన్నారులపై వీధి కుక్కలు దాడి చేసి గాయపరిచిన సంఘటన మండలంలోని అశోక్ నగర్ గ్రామంలో నెలకొంది. స్థానికులు అందించిన వివరాల ప్రకారం.. వీధులలో కుక్కలు గుంపులు గుంపులుగా సంచరిస్తూ.. ప్రజల్ని భయభ్రాంతులకు గురిచేస్తున్నాయన్నారు. గతంలో గ్రామ ప్రజలపై కోతుల దాడి మరువకముందే ప్రస్తుతం కుక్కల స్వైర విహారం లో పిల్లలు దాడికి గురవుతున్నారని పిల్లల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వీధులలో పదుల సంఖ్యలో కుక్కలు గుంపులుగా ఉండి పాదాచారులను ఆందోళనకు గురి చేస్తున్నాయని తెలిపారు. గుంపులుగా ఉన్న వీధి కుక్కలు రోడ్లపై వెళ్లే వాహనదారులను సైతం వెంటపడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని అన్నారు. పాఠశాలలకు వేసవి సెలవులు రావడంతో రోడ్డుమీద ఆడుకోవాలంటే పిల్లలు భయాందోళనలకు గురవుతున్నారని, కాగా పిల్లలు ఆడుకునే సమయంలో వీధి కుక్కలు వెంటపడి గాయపరిచాయని పిల్లల తల్లిదండ్రులు ఆరోపణలు చేస్తున్నారు. ఆదివారం పిల్లలతో కలిసి ఆడుకుంటున్న తరుణంలో ఇద్దరు పిల్లలపై కుక్కలు దాడి చేసి గాయపరచగా చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించినట్లు తల్లిదండ్రులు పేర్కొన్నారు. వీధులలో తిరిగే కుక్కల సైతం పలు వ్యాధులు వ్యాపించి అందవికారంగా దర్శనమిస్తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపంతో గ్రామాలలో వీధి కుక్కల, కోతుల సంఖ్య పెరిగిపోయి గ్రామ ప్రజలను ప్రశాంతంగా ఉంచడం లేదని వాపోతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామాలలో కుక్కల, కోతుల పై నియంత్రణ చర్యలు చేపట్టి గ్రామస్తులను కుక్కల,కోతుల దాడుల నుండి కాపాడాలని





